## రైతుల అభ్యున్నతికి సంఘాలు కృషి

తుర్కయంజాల్, నవంబర్ 16: రైతుల అభ్యున్నతికి సహకార సంఘాలు కృషి చేస్తాయని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు.70వ సహకార సంఘాల వారోత్సవాల్లో భాగంగా గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కొత్తరాంరెడ్డి, డైరెక్టర్‌లు సామ సంజీవరెడ్డి, జక్కా కృష్ణారెడ్డి, సహకార సంఘ జేఆర్ సురేఖ రాణి, డీఆర్ విజయలక్ష్మి, కార్యదర్శి రాందాసు, రాగన్నగూడ మాజీ సర్పంచ్ కందాడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

యాచారం, నవంబర్16: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ ఎన్నికలు-2023 సందర్భంగా ఎస్‌వీఈఈపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటింగ్ శాతంను పెంపొందించేందుకు అధికారులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో ఉమారాణి, మండల పంచాయతీ కార్యదర్శులు, సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బుక్‌కీపర్లు తదితరులున్నారు.

**PUBLIC NOTICE**

Date: 17-11-2023

The General Public are hereby informed that my clients (1) L. Srinivas Reddy, S/o. L.Anantha Reddy, R/o. 1-158, Singareni Colony, Mohan Nagar, Kothapet, Hyderabad-35, (2) L.Rama Krishna Reddy, S/o. L.Parshuram Reddy, R/o. H.No. 1-7-18/P/1, Reddy Colony, Sagar Ring Road, Hyderabad-79, (3) L.Madhusudhan Reddy, S/o. L.Parsuram Reddy, R/o. H.No. 8-7-92/NE/ 114, Hastinapuram, North Extension, L.B. Nagar, Hyderabad, entered into Agreement of Sale in respect to land admeasuring Ac. 01-22 gts. in Sy.No. 1111, situated at Nandigama (V), Kothur (M), Ranga Reddy District with M/s. SRD DEVELOPERS PRIVATE LIMITED, Regd Address 5-9-30/1/17, Ground Floor, Palace Colony, Lake Hill Road, Basheerbagh, Hyderabad-500 029, Rep. by its Director Smt. Urmila Agarwal and paid substantial amount towards Sale consideration (part) and intending to pay the balance Sale consideration and get Sale Deed executed in their favour. That if any person(s), Claiming any sort of Title, Right (or) Interest in respect to above said property, may put forth their objection(s) with valid documentary evidence within 07 days from the date of publication of this Notice at the undersigned address or otherwise my Clients will proceed further and conclude the Sale transaction and any objections received thereafter shall not be entertained.

**M/s. L.HARISH,** Advocate
Off: 2-2-1109, Plot No. 2,
Nandanavanam, Bagh Amberpet,
Hyd-13, **Cell: 9948323614.**

# బీఆర్‌ఎస్ ప్రచారానికి బ్రహ్మరథం

- అవినీతి కాంగ్రెస్‌ను అంతం చేయాలి
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- విస్తృతంగా కార్యకర్తల ప్రచారం

యాచారం, నవంబర్16: ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కుర్మిద్ద, తాటిపర్తి, నానక్‌నగర్, మేడిపల్లి, మల్కీజ్‌గూడ, తక్కళ్లపల్లితండా, తక్కళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ప్రచారానికి గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రం రాకాసుల పాలు కాకుండా బాగుండాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల ద్వారా అవినీతి కాంగ్రెస్‌ను అంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చేందాలంటే బీఆర్‌ఎస్ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులకు కన్నీళ్లే మిగులనున్నాయన్నారు. ఎన్నికల్లో తమ ఓటు ద్వారా కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాను దొంగలపాలు చేయొద్దన్నారు. నూతనంగా ప్రవేశ పెట్టిన బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మేడిపల్లిలో 5.80కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఐదేండ్లకోసారి ఎన్నికల ముందు ప్రజల వద్దకు వచ్చే మల్‌రెడ్డి రంగారెడ్డి మాటలకు మోసపోవద్దన్నారు. అనంతరం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ కుట్రలను ఓటుతోనే తిప్పి కొట్టాలన్నారు. మంచిరెడ్డిని నాలుగోసారి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్, సంతోష, హబీబుద్దీన్, ఎంపీటీసీలు రవికిరణ్‌రెడ్డి, శివలీల, శారద, సుమతమ్మ, తలారి మల్లేశ్, యాదయ్యగౌడ్, చిన్నోళ్ల యాదయ్య, శంకర్‌నాయక్, మద్దెల శశికళ, స్వరూప, రామచంద్రయ్య, సంగం రాజు, సత్తమ్మ, ఖాజు, గోపాల్, వెంకటేశ్, శంకర్‌గౌడ్, మొరుగు రమేశ్, అచ్చున దానయ్య, అబ్బయ్య, అనంతరెడ్డి కార్యకర్తలు ఉన్నారు.



యాచారం : మేడిపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌నెడ్డి

### మంచిరెడ్డి గెలుపుకై కలిసిరావాలి

ఇబ్రహీంపట్నంరూరల్ : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపుకై కార్యకర్తలు, నాయకులు కలిసిరావాలని ఆయన కుమార్తె శీతల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో ఎంపీపీ కృపేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బుగ్గరాములులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతిక్షణం ప్రజలకు మంచిచేసే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్వంత్‌రెడ్డి, ఎంపీటీసీలు అచ్చున శ్రీశైలం, జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బాలు, నాయకులు బుయ్యని సుధాకర్‌గౌడ్, అశోక్‌గౌడ్, నర్సింహగౌడ్, సురేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### గ్రామాల్లో ప్రచార జోరు

ఆదిబట్ల : బొంగుళూరు, ఆదిబట్ల, ఎంపీ పటేల్‌గూడ, కొంగరకలాన్, మంగల్‌పల్లి గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు కొప్పు జంగయ్య, కౌన్సిలర్ నారని మౌనిక తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా గులాబీ ప్రచారం

మంచాల : మండల పరిధిలోని ఎల్లమ్మతండా, బోడకొండ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించారు. మరింత అభివృద్ధి చెందాలంటే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నర్సింగ్ అనిత, సుకన్య, బద్రినాథ్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

పెద్దఅంబర్‌పేట : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీటీసీ గ్యార బాల లింగస్వామి అన్నారు. గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని గౌరెల్లి గ్రామం, కృష్ణానగర్‌లో ఉపసర్పంచ్ వేముల చంద్రశేఖర్, ఇతర నాయకులతో కలిసి ఆయన భారీఎత్తున ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మ్యానిఫెస్టో గురించి వివరించారు. మరిన్ని ప్రగతి పనుల కోసం మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విన్నవించారు. గ్రామంలో అభివృద్ధి చేసిన ఘనత కిషన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు గ్యార నర్సింగ్‌రావు, లెక్కల వెంకట్‌రెడ్డి, గ్యార లింగస్వామి, అచ్చయ్య, శ్రీనివాస్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు ఖాయం

తుర్కయంజాల్ : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే కోడలు మంచిరెడ్డి మౌనిక అన్నారు. మున్సిపాలిటీలో మంచిరెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ కీర్తనతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కార్తీక్, మహిళా విభాగం అధ్యక్షురాలు అశ్విని, నాయకులు దశరథ, బాబయ్య, ఆర్ల కృష్ణ, టీఎన్ దాస్ గౌడ్, విజయానంద్‌రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, నరేందర్ పాల్గొన్నారు.



పెద్దఅంబర్‌పేట: గౌరెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బాల లింగస్వామి, చంద్రశేఖర్ తదితరులు



మంచాల : బోడకొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ నర్మద. నాయకులు

**Format-C1**
**(for Candidate to publish in Newspapers, TV)**
**Declaration about criminal cases**
(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: **KALE YADAIAH**
**No: 3-53/1,Chinchalpet Village, Nawabpet Mandal Vikarabad District.**
Name of political party: **BHARAT RASHTRA SAMITHI**
Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
*Name of Constituency: **53-CHEVELLA (SC)**
I **KALE YADAIAH** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:
**(A) Pending criminal cases:**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of Offence(s) |
|---|---|---|---|---|
| 1 | CC.No:2297/ 22 IV Addl.JMFC Chittoor | Crime No.46/2010- PS Two Town thirumala, Chittoor District | -Pending- | Under Section 408,419,420,120(B) of Indian Penal Code. R/w 34 IPC Allegation of Misappropriation Aarjitha Seva Tickets in Thirumala Tirupati Devasthanams, Thirupati, Chittoor District |

**(b) Details about cases of conviction for criminal offences:**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of Office(s) & punishment imposed | Maximum punishment Imposed |
|---|---|---|---|
| -NA- | -NA- | -NA- | -NA- |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the electionconcerned in place of name of constituency.

**Sd/- Signature of Candidate**
**KALE YADAIAH**